## మహిళా దినోత్సవం రోజునే ఒక మహిళా డాక్టర్ పై జనసేన కీలక నేత వీరంగం

### వెంటనే స్పందించి పార్టీ నుంచి బహిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**ప్రత్తిపాడు , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జనసేన నేతలు వీరంగం సృష్టించారు. మహిళా డాక్టర్ శ్వేతపై జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ తమ్మయ్య బాబు వీరంగం సృష్టించారు. ఈ డాక్టర్ శ్వేత ప్రత్తిపాడు హాస్పిటల్ లో చేరిన అప్పటినుండి ఆమె సేవలకు ఒక ప్రత్యేకమైన విశిష్టత కలిగి ఉంది. పూర్తి వివరములలోకి వెళితే ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు ఫోన్లో చెప్పేందుకు నిరాకరించిన కారణంగా డాక్టర్ శ్వేతపై జనసేన చోటామోటా నాయకులు వీరంగం సృష్టించారు. బాధితుడికి వైద్యం చేస్తున్నాను తర్వాత మాట్లాడుతానని డాక్టర్ అనడంతో హుటాహుటిన హాస్పిటల్ కి వచ్చిన తమ్మయ్య బాబు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు విరుద్ధంగా వచ్చీ రావడంతోనే ఆ మహిళా డాక్టర్ పై తిట్ల దండకం అందుకుంటూ నేనెవరో మీకు తెలియదా అంటూ వీరంగం సృష్టించారు. వైద్యురాలితో పాటు సిబ్బంది, చికిత్స పొందుతున్న రోగులను భయాందోళనకు గురిచేశారు. ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిని చికిత్స నిమిత్తం కొందరు వ్యక్తులు ఈ సీహెచ్సీకి తీసుకువచ్చారు. విధుల్లో ఉన్న వైద్యురాలు స్పందించి చికిత్స ప్రారంభించారు. అదే సమయంలో కొందరు ఆసుపత్రిలోకి దూసుకువచ్చి బాధితుడిని ఎవరు తీసుకొచ్చారు. ఏం జరిగిందని అడుగుతూ ఆయా వివరానలను తమ పార్టీ నాయకుడికి చెప్పాలని వైద్యురాలికి ఫోన్ ఇచ్చారు. అవతలివారు తెలియని వైద్యురాలు.. బాధితుడికి చికిత్స అందిస్తున్నట్లు బదులిచ్చారు.దీంతో సిబ్బంది, రోగులు ఆందోళనకు గురయ్యారు. వీడియో చిత్రీకరిస్తున్న సిబ్బంది నుంచి ఫోన్ లాక్కొన్న కార్యకర్తలు బలవం తంగా ఆ దృశ్యాలు తొలగింపజేశారు. అధికారులు అక్కడ ఉన్నా ప్రేక్షకపాత్ర వహించారు. సీహెచ్సీలో జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి వరుపుల తమ్మయ్య బాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు సమాచారం.

## మార్చి 10 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్

### - ప్రజలు స్థానికంగా ఉన్న అధికారులకి అర్జీలను అందచేయాలి : కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 09 ( ప్రభాతవార్త ) :**



ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎన్నికల కోడ్ ఎత్తివేయడం జరిగినా దృష్ట్యా గతంలో నిర్వహించే విధానంలో ఇకపై ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యయ ప్రయాసలు కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని, క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజన్ మండల స్థాయి అధికారులకు మీ అర్జీలు పరిష్కారం కోసం అందజేయాలన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పిజిఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి లో అర్జీలను క్షేత్ర స్థాయిలోని కార్యాలయాల్లో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూహా మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు.

## సర్పవరంలో సీతారామ లక్ష్మణ సహిత హనుమ ఆలయ పునః ప్రతిష్ఠ

### : శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**కాకినాడ రూరల్ , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**



సర్పవరం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత హనుమన్ ఆలయం పున: ప్రతిష్ట నేపద్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామీజీ శనివారం రాత్రి సర్పవరం గ్రామానికి విచ్చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా చిన్న జీయర్ స్వామీజీ సర్పపురి వాసుడు శ్రీ భావ నారాయణ స్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారిని ఆలయ సిబ్బంది కుమార్ , అర్చకులు వెంకటాచార్యులు, కిరణ్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారులు. స్వామి వారి యొక్క ప్రసాదన్న అందజేసి ఆలయ విశిష్టతను స్వామీజీకి తెలిపారు.ఆదివారం ఉదయం భక్తులకు దర్శనం ఇచ్చిన అనంతరం యాగశాలో మహా పూర్ణాహుతి కుంభ యాత్ర, అనంతరం పునర్వసు నక్షత్ర వృషభ లగ్న సుముహుర్తంలో మహా కుంభ సంప్రోక్షణ, దృష్టి కుంభ, మంగళ ద్రవ్య దర్శనం, ప్రథమారాధన, శ్రీ సీతారామస్వామివారి కళ్యాణం, శాన్తి కళ్యాణం నిర్వహించారు. ఈ క్రమంలోనే స్వామీజీ ఆలయ శిఖరాన సుదర్శన చక్రం ప్రతిష్టించి బూరెలను సమర్పించి అనంతరం పై నుంచే భగవత్ భక్తులందరికీ బూరెలు ఎగుర వేయగా బూరెలు అందుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ పాల్గుణ మాసం దశమి తిది, పునర్వసు నక్షత్రం రోజున ఆళ్వార్లులో కులశేఖర ఆళ్వార్లు జన్మదినోత్సవం రోజున వెంకటాచార్యులు ముహుర్తం నిర్ణయించడం గ్రామానికి శుభాన్ని సూచించే సుముహుర్తమన్నారు. స్వామి శ్రీరామ చంద్రమూర్తే ఈ ముహుర్తం నిర్ణయించి ఉంటాడన్నారు. గ్రామానికి అందిరికీ మంచి సందపలు ఇవ్వాలన్నారు. ఈ అగ్రహారంలో ఉన్నవారు వారి జీవన విధానం కోసం ఎక్కడెక్కడికో చెదిరిపోయినా.. తిరిగి నేడు పున: ప్రతిష్ట పేరుతో కలవడం అభినంద నీయమన్నారు. ఎందరో మహనీయులు ఇక్కడ ఉన్నారన్నారు. కులశేఖర ఆళ్వార్లు లక్ష్యం భగవత్ సేవ అన్నారు. ఆళ్వార్లులో కులశేఖర్ రాజు అన్నారు. ఆళ్వార్లు వచ్చిన రోజు, రాముడు మన గ్రామానికి వచ్చిన రోజు ఒక్కటే కావడం సర్పవరం గ్రామం పరమ పవిత్రమైందన్నారు. ఈ సందర్భ ంగా ఆళ్వార్లు శ్లోకంను భక్తులతో జపింప చేసారు. పురాణ పండ వెంకటా చార్యులు, రామ కృష్ణాచార్యులు స్వామివారిని సత్కరిం చారు. శ్రీమన్నారాయణ భక్తులకు స్వామివారు ప్రసాదం పంపిణీ చేసారు. పూర్వం ఉన్న ధ్వజస్థభంను స్వామీజీకీ వెంకటా చార్యులు చూపించి 18వ శతాభ్దపు నాణేలాను చూపించారు. వేలదిగా తరలి వచ్చిన భక్తులకు స్వామి వారు తీర్ధం అందించారు. ఈ కార్యక్రమంలో నేపాల్ శ్రీ కృష్ణమా చార్యులు, సాతులూరి గోపాల కృష్ణమా చార్యులు, మాజీ ఎంపి వంగా గీతా విశ్వనాద్, మాజీ మంత్రి వర్యులు కురసాల కన్నబాబు, వైకాపా నాయకులు పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాక నీటి సంఘం డైరెక్టర్ల సమావేశం



**మామిడికుదురు , మార్చి 09 ( ప్రభాతవార్త )**

కొమరాడ గ్రామంలో ఆదివారం తాటిపాక నీటి సంఘం డైరెక్టర్ల సమావేశం సంఘం అధ్యక్షుడు కడలి కృష్ణ మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన తాటిపాక నీటి సంఘము ఎన్నికల్లో తనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు రాజోలు నియోజకవర్గం శాసనసభ్యులు దేవా వరప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాటిపాక ఛానెల్ లో ఉన్న రైతులకు,కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రబీ పంట చివరి దశకు చేరుకోవడంతో నీటి ఎద్దడి రాకుండా ప్రతీ డైరెక్టర్ తమ పరిధిలో ఉన్న రైతులతో మమేకమై నీరు అందేలా సహాయసహకారాలు అందించాలన్నారు.రబీ పంట పూర్తి అయిన తరువాత వేసవి కాలంలో కాలవల పూడిక తీయుట,అవసరమైన చోట రిటర్నింగ్ వాల్స్, వంతెనలు నిర్మించుటకొరకు రాజోలు నియోజకవర్గం శాసనసభ్యులు దేవా వరప్రసాద్,కోనసీమ సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్,అధికారులతో చర్చిద్దామని సూచించారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు అప్పారి వెంకటేశ్వరావు,నేదూరి శ్రీనివాసరావు,చేగొండి పద్మావతి, జక్కంపూడి సూర్యప్రకాష్ రావు,పులకండం సీత, ఆకుల మల్లేశ్వరరావు,విత్తనాల త్రిమూర్తులు,అనసూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన




**అమలాపురం , మార్చి 09 ( ప్రభాతవార్త )**

ఆకొండే సింహాచలం సర్వీస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది.అధిక సంఖ్యలో ఉద్యోగార్ధులు ఈ యొక్క జాబ్ మేళాలో పాల్గొన్నారు.వివిధ కంపెనీల ప్రతినిధులు అర్హులైన వారికి నియామక పత్రాలు అందించారు సుమారు 28 మందికి ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా నియామ పత్రాలు అందించడం జరిగింది.మరింత మందికి సంబంధించినటువంటివి తుది పరిశీలనలో ఉన్నాయని మరొక వారం రోజుల్లో వారి యొక్క వివరాలు తెలియ పరుస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపినట్టుగా ట్రస్ట్ చైర్మన్ ఆకొండి పవన్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఆకొండి సింహాచలం ట్రస్ట్ ప్రతినిధులు రవీంద్ర,ఆ కొండి చాణిక్య,జెసిఐ ప్రతినిధులు వాణి వాడ్రేవు శ్రీరామ్ పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలు పక్కన బ్రాందీ షాప్ లు వెంటనే తొలగించాలి



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**

హిందూ దేవాలయాలు పక్కన బ్రాందీ షాప్ లు వెంటనే తొలగించాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ,మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు తెలిపారు. బొడిపాలెం వంతెన వద్ద దుర్గమ్మ తల్లి గుడి,ఆంజనేయ స్వామి గుడి అయ్యప్పస్వామి గుడి,వారాహి మాత గుడి ఉన్నాయి రోజు అధిక సంఖ్యలో మహిళలు గుడికి వెళ్లి పూజలు నిర్వహిస్తూ ఉంటారు.నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం లో ప్రభుత్వం మద్యం షాపు కేటాయించడం భక్తులకు ఇబ్బంది కరంగా ఉంటుంది కాబట్టి తక్షణవే మనోజ్ మద్యం షాపు తొలగించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనోజ్ మద్యం షాప్ తొలగించాలి అని కొత్తపేట ఎక్సైజ్ సిఐ కె.కాత్యాయని కి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ,మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వర రావు మెమోరాండం ఇచ్చారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్

**గండేపల్లి , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ది స్ట్రెంత్ ఆఫ్ యాన్ ఇంజనీర్" అనే రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 150 కి పైగా జట్లు, దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 190 మంది విద్యార్థులు పాల్గొన్నారు.బీ లైట్ అండ్ స్ట్రాంగ్, ఎకో ఇన్నోవేట్, ఫిల్టర్ ఫ్రెంజీ, జియో–వాల్ కాంపిటీషన్, సీస్మిక్ స్పెక్టకిల్ వంటి వినూత్న పోటీల శ్రేణి విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానాన్ని సృజనాత్మకతను అన్వయించుకోవాలని సవాలు చేసింది. ఈ పోటీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు అద్భుతమైన సమస్య పరిష్కార నైపుణ్యాలు, జట్టుకృషి ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీలతో పాటు, ఈ విదంగా ఫెస్ట్‌లో వరంగల్‌లోని ఎన్ ఆర్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ పి. స్వామి నాగ రత్న గిరి అతిథి ఉపన్యాసం, ఇండస్ట్రీ–ఇన్‌స్టిట్యూట్ ఇంజనీర్స్ ఫోరం నిర్వహించిన ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, ప్రో.వైస్ చాన్సలర్ డా ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్,విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక హెల్త్ చెకప్ పోస్టర్ ను ఆవిష్కరించిన మెడికవర్



**కాకినాడ రూరల్ , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**

స్థానిక అచ్చంపేట జంక్షన్ సమీపంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో సేవలందిస్తున్న మెడికవర్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక హెల్త్ చెకప్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ సుస్మితా రాంనాథన్, ఐపీఎస్ కాకినాడ జిల్లా డా. శ్యామల, ఐసిఎంఆర్ హాజరయ్యారు. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కునే ఆరోగ్య సమస్యలు పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో మేలు అని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుటుంబాల్లోనే కాదు, సమాజ అభివృద్ధిలోనూ కీలక భూమికను పోషిస్తారని అలాంటి వారికి ఆరోగ్యం కూడా ఎంతో అవసరం అని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమములో భాగంగా మహిళల కు సమగ్ర ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక హెల్త్ ప్యాకేజీని ఆవిష్కరించారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శుభాకర రావు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక హెల్త్ ప్యాకేజీ గురించి వివరించారు.రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్ , థైరాయిడ్, విటమిన్స్, పాప్స్మియర్, గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్ వైద్యులు సూచనలు అతి తక్కువ ఖర్చు కి అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ శుభాకార రావు ,మెడికల్ సూపరింటెండెంట్ డా. గౌతమ్ రామ్ , హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడికుదురులోశ్రీ సత్యసాయి మెగా మెడికల్ క్యాంపు

**మామిడికుదురు , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబావారి శతజయంతి ఉత్సవాల సందర్భముగా డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం శ్రీ సత్య సాయి మెగా మెడికల్ క్యాంపు జరిగింది.ఈ క్యాంపును స్థానికులైన గోపాలకృష్ణ,భారతి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయగా స్థానిక డాక్టర్ల బృందముచే , ప్రశాంతి పతాక ఆవిష్కరణ స్వామి వారి పాదముల చెంత పుష్పములు సమర్పించడం జరిగినది. ఈ శిభిరములో సుమారు 960 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణి చేశారు. శిభిరంలో 350 మంది రోగులకు శ్రీ సత్యసాయి మొబైల్ వ్యాన్ ద్వారా ఇ.సి.జి,ఎక్సరే,రక్త పరీక్షలు నిర్వహించారు.వైద్య శిభిరములో 92 మందికి కంటి పరీక్షలు చేసి రోగులకు ఉచితముగా కళ్ళజోళ్ళు ఇచ్చేందుకు గుర్తించారు.10 మందికి కంటి శుక్లముల ఆపరేషన్ నిమిత్తము వేమగిరి తీసుకుని వెళ్లారు.ఈ శిభిరానికి వచ్చిన వారందకి ఉచిత భోజన ప్రసాద సదుపాయాలను ఏర్పాటు చేశారు.ఈ శిభిరములో అమలాపురం జోన్ కన్వీనర్ డాక్టర్. జి. ప్రభాకర్, స్థానిక డాక్టర్లు డాక్టర్. బి. రాఘవేంద్రరావు,డాక్టర్ కాసిన ప్రభాకర్, పర్వత వర్ధన రావుతో పాటు పలువురు డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారు.

## 'యువతపోరు'ను విజయవంతం చెయ్యాలి : వనిత



**గోపాలపురం , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 12న తలపెట్టిన 'యువతపోరు' కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని రాష్ట్ర మాజీ హోంమంత్రి, గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ తానేటి వనితా పిలుపునిచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపాలపురంలోని మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేద విద్యార్థుల పట్ల సీఎం చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దానిని నిరసిస్తూ ఈ నెల 12న రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 'యువతపోరు' కార్యక్రమాన్ని తలపెట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. పేద విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండాలనే ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ కార్యక్రమానికి ప్రవేశపెట్టారని, దానిని మరో మూడడుగులు ముందుకేసి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమర్ధవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఎంతో మంది పేద విద్యార్థుల ఫీస్ రియంబర్స్మెంట్ ద్వారా డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, అలాంటి పథకాన్ని అమలు చేయకపోవడం బాధకరమని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల పార్టీ అధ్యక్షులు వెలగ శ్రీరామ్మూర్తి, సీనియర్ నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి, ఏస్కె వల్లి, దుగ్గిరాల రమేష్, కాకులపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా వీరబ్రహ్మాం

**శంఖవరం , మార్చి 09 ( ప్రభాతవార్త ) :**



రాష్ట్ర బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడిగా గుత్తుల వీరబ్రహ్మాం ను ఎన్నుకున్నారు. స్థానికంగా గల రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుండి ఉద్యోగ సంఘాల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ విటల్ కుమార్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా విద్యా శాఖ లో పనిచేస్తున్న గుత్తుల వీరబ్రహ్మాంని, నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా విజయవాడ దేవాదాయశాఖలో పని చేయుచున్న హేమలతని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా విద్యుత్ శాఖ లో ఏడిఈ గా పని చేస్తున్న , మండపేట కు చెందిన చొల్లంగి శ్రీధర్ కు బాధ్యతలు అప్పగించడమైనది. ఉద్యోగుల సంఘం సంక్షేమానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లా కమిటీ సభ్యులతో బాటు అన్నవరం దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు

## కలిసి పోరాటం చేసాం..కలిసి ఉత్సవం జరుపుకుందాం : ఎమ్మెల్యే బత్తుల విస్తృతప్రచారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** జనసేనఆవిర్భావ సభ ప్రచారాన్ని భారీస్థాయిలో వినూత్నంగా, ప్రతిష్టాత్మకంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేపట్టారు. గ్రామాల్లో 3,000 వాల్ స్టిక్కర్స్ తో కనువిందు చేస్తూ ప్రచారం నిర్వహించారు. 100% స్ట్రైక్ రేట్తో ఘనవిజయం సాధించిన తర్వాత వచ్చిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఓ ఉత్సవంలా అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జరిపిస్తున్న ఈ శుభ సందర్భంలో రాజానగరం నియోజవర్గం నుండి గౌరవ శాసనసభ్యులబత్తుల బలరామకృష్ణ అంతే ప్రతిష్టాత్మంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఆవిర్భావ వేడుక ప్రచారాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇప్పటికే రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు కిరువైపులా భారీ హెూర్డింగ్లు, భారీ కటౌట్లు, వందలాది ఫ్లెక్సీలు, 25 చోట్ల 100 అడుగుల భారీ జనసేన పార్టీ జెండా స్థూపాలు, 5,000 వేల బైకులతో ఆవిర్భావ సభకు సంఘీభావంగా బైక్ ర్యాలీలు ఏర్పాటు చేశారు. ఈ ఆవిర్భావ సభ ప్రచారాన్ని రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయని భారీ స్థాయిలో వినూత్నంగా, వైవిధ్యంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళుతున్నారు, దానికి మరింత అదనంగా ఇలా గ్రామాల్లో 3,000 వేల అతిపెద్ద వాల్ స్టిక్కర్స్ తో ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా గ్రామస్థాయిలో తీసుకెళ్లి జనసేన పార్టీ పట్ల తన అంకితభావాన్ని, అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## శారీరక వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

**: ఆహార నియమాలతో అదుపులో మధుమేహం**




**కాకినాడ రూరల్ , మార్చి 09 ( ప్రభాతవార్త )** శారీరక వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, మధుమేహవ్యాధిగ్రస్తులు ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేస్తుంటే ఈ వ్యాధి అదుపులో ఉంటుందని ప్రముఖ మధుమేహ వ్యాధి నివారణ వైద్యులు డాక్టర్ భీమాల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వంశపారంపర్యం, అధిక బరువు, కొలెస్ట్రాల్, మానసిక ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల మధుమేహం వస్తుందని అన్నారు. అతిగా మూత్ర విసర్జన ,గొంతు పొడారిపోవడం, నీరసం, అరికాళ్ళ మంటలు, తిమ్మిర్లు వ్యాధి లక్షణాలని అన్నారు .ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే కంటి నరాలు దెబ్బతినడం, గుండె సమస్యలు, కాళ్లలో పుండ్లు, కిడ్నీలు పాడవడం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఈ వ్యాధి అదుపునకు గాను రోజుకి అరగంటసేపు వ్యాయామం చేయాలని ,ఉప్పును పరిమితంగా తీసుకోవాలని, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు అధిక బరువే సమస్త రోగాలకు కారణమైనందున ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామ చేయాలని డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు అనంతరం వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ భీమల దుర్గాప్రసాద్ సలాది సూర్యకిరణాలను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనమల రామం ,పివి రాఘవరావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, డి సుబ్రహ్మణ్యం, ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పథకం పారదర్శకంగా అమలు చేయాలి : పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 09 ( ప్రభాతవార్త ) :** ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రతి పథకం పారదర్శకంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. నియోజక వర్గంలోని తేటగుంటలో గల క్యాంపు కార్యాలయంలో ఆదివారం తొండంగి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అభివృద్ధి పనులకు పుష్కలంగా నిధులు తెప్పిస్తామన్నారు.ఇదే సమయంలో గ్రామ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.ప్రతి పథకం పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఏకపక్ష నిర్ణయాలు విడనాడీ సమిష్టిగా పనిచేయాలని సూచించిన యనమల అభివృద్ధిని కాంక్షించి ఎవరైనా పార్టీలోకి వస్తే స్వాగతించండి,అంతేగాని బలవంతపు చేరికలకు చోటివ్వొద్దని యనమల ఉద్బోధించారు. సమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, విజయబాబు, కోడా వెంకటరమణ,సిద్ధా రాంబాబు, బైరవర్జుల చందు, చొక్కా కాశీ మనిమల కొండబాబు, అంగుళూరి సుధాకర్,కాలిబోయిన చంద్రరావు,సిద్దా రాంబాబు,అరిగెల నర్సింహమూర్తి,కొయ్యా కేశవ్,తాటిపర్తి శ్రీను,నేమాల కృష్ణ, దూలం మురళి తదితరులు పాల్గొన్నారు

## గీత కులాలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించింది. ఈ నిర్ణయం పట్ల గీత కుల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు రోజుల క్రితం నిర్వహించిన గీత కులాలకు సంబంధించిన లాటరీ విధానంలో షాపులు దక్కించుకున్న లబ్ధిదారులు ఆయా మండలాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోజు కొత్తపేట మండలం, బోడిపాలెం సెంటర్ వద్ద గీతా కులాలకు దక్కిన వైన్స్ షాప్ మనోజ్ వైన్స్ పేరుతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ,ఈ షాపుల ద్వారా మా వృత్తికి వి లువలేకుండా పోయిన జీవనోపాధికి తిరిగి ఊపిరి లభించిందని. ఇంతటి అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వా నికి మద్దతుగా ఉంటాం" అని వారు పేర్కొన్నారు.

## నూకాంబికా అమ్మవారికి పావుకిలో రజతం సమర్పణ



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో అమ్మవారికి రూపొందిస్తున్న రజత ఆభరణాల నిమిత్తం ఆలమూరుకు చెందిన చిరుకూరి శ్రీలక్ష్మీ సౌమ్య, వీరప్రసాద్ దంపతులు ఆదివారం పావుకేజీ వెండిని కానుకగా అందజేశారు. అమ్మవారి వెండి ఆభరణాల తయారీలో ఈ వెండిని వినియోగించనునట్లు మహిళా భక్తులు తెలియజేశారు. కార్యక్రమంలో చిరుకూరి సత్తిబాబు, వెంకటలక్ష్మి, భార్గవ శ్రీధర్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నేడు యధావిధిగా పి.జి.ఆర్.ఎస్ : కమిషనర్ కేతన్ గార్గ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 09 ( ప్రభాతవార్త ) :** ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎన్నికల కోడ్ ఎత్తివేయడం జరిగినా దృష్ట్యా గతంలో నిర్వహించే విధానంలో ఇకపై ప్రతి సోమవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మూడవ అంతస్తులో సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అర్జీలను ఉదయం గం 10 నుంచి మగం1వరకు స్వీకరించడం జరుగుతుందని కమిషనరు కేతన్ గార్గ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు . నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఆర్ ఎమ్ సి అన్ని విభాగాధిపతులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు.

## భక్తులతో కిక్కిరిసిన తలుపులమ్మ లోవ



**తుని ( రౌతులపూడి) , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** తుని మండలంలోని శ్రీ తలుపులమ్మ లోవ దేవస్థానంకు ఆదివారం భక్తులతో కిక్కిరిసింది .ఆలయం తెరుచు సమయములో ఉదయం గం.6.00 ల నుండి సాయంత్రం గం.6.00 ల వరకు మాత్రమే సుమారు 18,000 మంది శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రసాద ముల విక్రయం ద్వారా రూ 1,39,305లు,పూజా టిక్కెట్లు ద్వారారూ 86,900లు,కేశకండన టిక్కెట్లు ద్వారా రూ 13,960లు వాహనపూజలు టిక్కెట్లు ద్వారా రూ 3,890లు,కాటేజీలు ద్వారారూ 43,756లు ఇతర మిసిలేనియస్ డొనేషన్లు ద్వారా రూ77,609 లు వెరసి మొత్తం రూ 3,65,420 లుఆదాయం వచ్చినదని కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాధరాజు తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త )** అమలాపురం నియోజకవర్గానికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 62 లక్షల 17484 రూపాయలు విలువచేసే 78 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేసారు.

## మారెమ్మ తల్లి అమ్మవారి జాతర మహెూత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట రూరల్ , మార్చి 09 ( ప్రభాతవార్త )** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామ దేవత మారెమ్మ తల్లి అమ్మవారి జాతర మరియు తీర్థ మహెూత్సవ వేడుకల గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ నెల 16,17,18 తేదీలలో జరిగే ఉత్సవాల్లో అందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు బుల్లితాత,బండారు ధనరాజు,బండారు వీరబాబు, చిక్కట్ల అబ్బు, బండారు రాజేష్, బండారు శివరామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం : జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 09 ( ప్రభాతవార్త ) :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 10 న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9 గంటల30 నిముషాలు కు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## సయాటికాతో బాధపడుతున్న పైడిపాలను నవీన్ పరామర్శ




**గండేపల్లి , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు కాలుకి సయాటికా కాలు నరం వాపు కారణంగా ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని మల్లిసాల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆదివారం సూరిబాబును పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు,కందుల చిట్టిబాబు,దేవరపల్లి మూర్తి,సర్పంచ్ సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద తెరపై ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వీక్షణం



**అంబాజీపేట , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇండియా-న్యూజిలాండ్ జట్ల మధ్య ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ను అంబాజీపేట వాసులు పెద్ద తెరపై తిలకించారు. అంబాజీపేట పెద్దవీధిలోని అప్పన వెంకటరాజు సన్స్ కళ్యాణ మండపంలో అప్పన వాసు, గెల్లి నవీన్,కాసు ఫణీంద్ర ల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన పెద్ద తెరపై క్రికెట్ మ్యాచ్ ను తిలకించేందుకు క్రీడాభిమానులు,యువకులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులతో పాటు యంగ్ మెన్స్ వైశ్య సంఘ సభ్యులు, స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 50 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి, 251 పరుగులు చేసింది. 252 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, శుబ్మన్ గిల్ లు శుభారంభాన్ని అందించారు.

## రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా వెలిసిన జనసేన అతిపెద్ద భారీ జెండాలు



**రాజమహేంద్రవరం , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి, సాధించిన ఘన విజయాన్ని సగర్వంగా చాటేందుకు రాష్ట్రవ్యాప్తంగా జన శ్రేణులు ఈ ఆవిర్భావ సభను ఓ ఉత్సవంలో జరిపిస్తున్నారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు మాస్ లీడర్ బత్తుల బలరామకృష్ణ వారి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎప్పటికే జనసేన పార్టీ పట్ల తన అభిమానాన్ని చాటుతూ వందలాది హెూర్డింగ్లు, వేలాదిగా జనసేన జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో పండుగ వాతావరణం సృష్టించారు. ఈ ఆవిర్భావ సభ ఉత్సవంలో భాగంగా రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా 100 అడుగుల ఎత్తు గల జనసేన జెండా స్థూపాలను 25 చోట్ల స్థాపించి, రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ సత్తాను రాష్ట్రానికి మరొకసారి తెలియజేశారు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడున్న ప్రతీ ఒక్కరూ సగర్వంగా చేసుకునే ఉత్సవం. జనసేనుడికి నీరాజనం...బలరాముడి ప్రభంజనం జనసేన సత్తా చూపించేందుకు ఉవ్వెత్తున ఎగుస్తున్న జన సునామీలా తరలి వెళ్దాం రండి..తరలిరండి.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి రూ 1,50,000 లు విరాళం అందజేత



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామములో వేంచేసియున్న నవనారసింహ క్షేత్రాలలో ప్రముఖమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిదిలో ప్రతి నిత్యం నిర్వహించే శ్రీ నారసింహ సుదర్శన హెూమం నకు శాశ్వత విరాళముగా హైదరాబాద్, షేక్ పేట వాస్తవ్యులు అవసరాల సూర్య బాయన్నపంతులు వారి



కుటుంబ సభ్యులు రూ. 1,00,000 /– లు సుదర్శన హెూమంనకు సమర్పించారు. శ్రీస్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యాన్నదాన పథకమునకు ఏలూరు వాస్తవ్యులు మద్దిపట్ల ఆనంద్ కుమార్ శర్మ, వారి కుటుంబ సభ్యులు రూ. 50,000 లు విరాళముగా సమర్పించారు. శ్రీ స్వామి వారి దర్శనానంతరము శ్రీ స్వామి వారి చిత్రపటంలు ప్రసాదములు నువారికి అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అందజేశారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** అమలాపురం మండలం సమనస బాబు నగర్ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి ఉదయ బాబు , కోదూరు రామ్మూర్తి , రాజుల పూడిభీముడు,లవ వర్మ , కరేళ్ల సూర్య భాస్కరం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కామన



**కోనసీమ బ్యూరో , మార్చి 09 ( ప్రభాతవార్త ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ కి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సోదరీమణి వైఎస్ షర్మిల కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకర్ తెలిపారు.

అమ్మ, అక్క, చెల్లి, సోదరీ మణులు అందరకి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

